www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...
మంగళవారం 5 - 8 - 2025 | సంపుటి : 1 | సంచిక : 30 | పేజీలు : 12 | వెల : 5/- | తెలంగాణ/ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



## కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయండి

అప్పులపై వడ్డీ తగ్గింపును పరిశీలిస్తాం

కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి



# ఇష్టానుసారం కేసీఆర్ డిజైన్లు మార్చారు

అంత గొప్పగా నిర్మించినా.. మూడేళ్లకే కుంగిపోయింది - విచారణకు వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచారు - ఎన్నికలకు ముందే కాళేశ్వరంపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పాం కమిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించిన వ్యక్తి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా పనిచేశారు - కేసీఆర్, హరీష్ రావు సహా అనేకమందిని పీసీ ఘోష్ విచారించారు - 16 నెలల తర్వాత 665 పేజీల నివేదికను కమిషన్ ప్రభుత్వాన్ని సమర్పించింది రిపోర్ట్ అధ్యయనానికి ముగ్గురు అధికారులతో మరో కమిటీ వేశాం - కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను కేబినెట్ ఆమోదించింది - కమిషన్ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చర్చిస్తాం - అసెంబ్లీలో అన్ని పార్టీలకు మాట్లాడే అవకాశం ఇస్తాం అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణ - ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదు - మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



## శిబూసోరెన్ కన్నుమూత

జార్ఖండ్‌కు మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతల నిర్వహణ

ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం

సోరెన్ మృతిపట్ల రాష్ట్రపతి ప్రధాని సంతాపం

# కాళేశ్వరం నివేదికతో ఇబ్బందిలేదు..



బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేయాలనే ఉద్దేశం

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ కుట్రలు

ప్రభుత్వ తీరు, వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలు

## మన భూభాగాన్ని చైనా ఆక్రమించిందని
# మీకెలా తెలుసు..?



రాహుల్ గాంధీ పై సుప్రీంకోర్టు ఆగ్రహం

నిజమైన భారతీయులెవరూ అలా మాట్లాడరని వ్యాఖ్య ...

# మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తా



రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి అక్కడ బ్యారేజ్ కట్టారు

గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారు

జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం

రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం

తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదు

సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు

మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు

కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆరే బాధ్యుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## 'పరీక్షా పే చర్చ' కు
# అరుదైన ఘనత



గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు

3.53 కోట్ల రిజిస్ట్రేషన్లు, 21 కోట్ల మంది వీక్షణతో

ప్రపంచ రికార్డు

# నిరాహార దీక్ష విరమించిన ఎమ్మెల్సీ కవిత

ధర్నాచౌక్ వద్ద ఉద్రిక్త వాతావరణం


దీక్షను విరమించాలని హైకోర్టు ఆదేశాలు జారీ

లోకల్ బాడీ ఎన్నికలపై సంచలన వ్యాఖ్యలు





## నాణ్యమైన జీవన ప్రమాణాలను
# సాధించడమే లక్ష్యం



పాలనలో పీపుల్-విజన్-నేచర్-టెక్నాలజీకి ప్రాధాన్యమివ్వాలి

అలాచేస్తేనే అత్యుత్తమ ఫలితాలు వస్తాయి

కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి.

## బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలుకు పూర్తి మద్దతిస్తాం

హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారు

'రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు

ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది - బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు



# బనకచర్లను అడ్డుకుని తీరుతాం

స్థానిక సంస్థల ఎన్నికల లోపు.. బీఆర్ఎస్ చీలడం ఖాయం

బీసీ రిజర్వేషన్లపై కవిత ధర్నా చేయడం పెద్ద జోక్

నారా లోకేశ్ ఓ పిల్లాడిలా మాట్లాడుతున్నాడు

- మంత్రి కోమటిరెడ్డి హాట్ కామెంట్స్

**విశ్వంభర, నల్లగొండః** నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుని తీరుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం అవకతవకలపై జస్టిస్ పి.చంద్రఘోష్ రిపోర్టు ప్రభుత్వానికి అందిందని అన్నారు.

నివేదికపై బ్రీఫ్ కమిటీ పూర్తిగా అధ్యయనం చేసి కేబినెట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. కాళేశ్వరం నిర్మాణంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు.. బీఆర్ఎస్ (కే), (హెచ్),(ఎస్) (కేటీఆర్, హరీశ్ రావు, చంద్రశేఖర్ రావు)గా చీలడం ఖాయమని జోస్యం చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై కేసీఆర్ కూతురు కవిత ధర్నా చేయడం పెద్ద జోక్ అని కామెంట్ చేశారు. ఇక నారా లోకేశ్ ఓ పిల్లాడిలా మాట్లాడుతున్నాడని.. ఏ మాత్రం రాజకీయ అవగాహ లేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# ఇష్టానుసారం కేసీఆర్ డిజైన్లు మార్చారు

## మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి




విశ్వంభర, హైదరాబాద్:
కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం కేబినెట్ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతాం. రీడిజైనింగ్ పేరుతో ఇష్టానుసారం కేసీఆర్ డిజైన్లు మార్చారు. అంచనా వ్యయం పెంచారు. అంత గొప్పగా నిర్మించినా.. మూడేళ్లకే కుంగిపోయిందని రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నికలకు ముందే కాళేశ్వరంపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పాం. చెప్పినట్లే విచారణ చేయించాం. కాళేశ్వరం కమిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించిన వ్యక్తి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా పనిచేశారని అన్నారు. ఆయన నిబద్ధత కలిగిన వ్యక్తి అని చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేకమందిని పీసీ ఘోష్ విచారించారని అన్నారు. దాదాపు 16 నెలల తర్వాత 665 పేజీల నివేదికను కమిషన్ ప్రభుత్వాన్ని సమర్పించింది. ఆ తర్వాత రిపోర్ట్ అధ్యయనానికి ముగ్గురు అధికారులతో మరో కమిటీ వేశామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే కాళేశ్వరం కూలిపోయిందని కమిషన్ నిర్ధారించిందని చెప్పారు. మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇచ్చిందని గుర్తుచేశారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను కెబినెట్ ఆమోదించిందని అన్నారు. త్వరలోనే అసెంబ్లీలో చర్చిస్తామని.. అంతకుముందే సభ్యులకు నివేదిక కాపీని అంద జేస్తామని చెప్పారు. సభ్యులు అందరి అభిప్రా యాలు తీసుకు ంటామని అన్నారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తప్పులు ఒప్పుకో కుండా మొండివాదన చేసేవారికి ప్రజలే మళ్లీ తగిన విధంగా బుద్ధి చెబుతారని అన్నారు. పీసీ ఘోష్‌ను కాకుండా.. ఎమ్మెల్సీ కవిత ఘోష్‌తో కమిటీ వేసి ఉంటే బాగుండేది అని తీవ్ర విమర్శలు చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు కాకుండా.. కమిషన్ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చర్చిస్తామని.. అసెంబ్లీలో అన్ని పార్టీలకు మాట్లాడే అవకాశం ఇస్తాం. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు.

**ఈ నివేదిక ప్రభుత్వం ఇచ్చింది కాదు: డిప్యూటీ సీఎం భట్టి..**


జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు.
ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు.



## బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలుకు పూర్తి మద్దతిస్తాం

మొదటిపేజీ తరువాయి...
విశ్వంభర, హైదరాబాద్: బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బీజేపీ పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శిం చారు."రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం.ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదు"అని రామచందర్‌రావు అన్నారు.

# మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తాం




విశ్వంభర, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు.
"మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటుపై ఎన్‌డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ప్లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది.

ఆ లేఖ వెనుక దురుద్దేశాలు..

తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు.

# శిబూసోరెన్ కన్నుమూత...



మొదటిపేజీ తరువాయి...
విశ్వంభర, ఢిల్లీ: జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ ఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. "మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది" అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీకి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార?ండ్ ముక్తి మోర్చా(%జేఎమ్ఎమ్%)ను ఏర్పాటు చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార?ండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు.ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేకపోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది.తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్య కేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే ఢిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం తెలియజేశారు. "శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటుంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి" అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# మన భూభాగాన్ని చైనా ఆక్రమించిందని మీకెలా తెలుసు?



మొదటిపేజీ తరువాయి...
విశ్వంభర, నేషనల్ బ్యూరో:
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని రాహుల్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టింది. చైనా ఆక్రమించిందనే విషయం మీకెలా తెలుసని కాంగ్రెస్ నేతను ప్రశ్నించిన సర్వోన్నత న్యాయస్థానం నిజమైన భారతీయులెవరూ అలా మాట్లాడరని వ్యాఖ్యానించింది. రాహుల్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతూ.. దేశంలో ఉన్న సమస్యలను ప్రశ్నించకపోతే రాహుల్ ప్రతిపక్ష నాయకుడు ఎలా అవుతారని వాదించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఏదైనా సమస్య లేదా విషయంపై మాట్లాడాలంటే పార్లమెంటులో మాట్లాడాలని.. సోషల్ మీడియాలో కాదని పేర్కొంది. ఇటువంటి సమస్యలను పార్లమెంటులో ఎందుకు లేవనెత్తరని ప్రశ్నించింది.2022లో దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ..పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "2020 జూన్‌లో లడఖ్‌లోని గల్వాన్ లోయలో చైనా సైనికులతో జరిగిన హింసాత్మక ఘర్షణ సమయంలో దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల భారత భూగాన్ని చైనా స్వాధీనం చేసుకుంది. ఇది ఢిల్లీ వైశాల్యం కంటే ఎక్కువ. కానీ, కేంద్రంలో అధికారంలో ఉన్నవారు దాని గురించి ఒక్క ప్రశ్న కూడా అడగరు. అరుణాచల్‌ప్రదేశ్‌లో 20 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు.ఆ భూభాగాన్ని తిరిగి ఇవ్వాలంటూ మన సైన్యం చైనా సైన్యంతో
చర్చలు జరిపినప్పటికీ ప్రధాని మోడీ ఈ విషయంలో అబద్ధాలు చెబుతున్నారు.. ఆక్రమణే జరగలేదంటున్నారు. దీని గురించి దేశ మీడియా ప్రశ్నించడం లేదు. ఇది నిజం కాదా..? ఇదంతా యావత్ దేశం గమనిస్తోంది" అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో రాహుల్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దేశ సైన్యాన్ని అవమానించేలా మాట్లాడారని ఆరోపిస్తూ 2022లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి న్యాయస్థానంలో ఫిర్యాదు దాఖలు చేశారు.

# నిరాహార దీక్ష విరమించిన ఎమ్మెల్సీ కవిత



శ్వంభర, హైదరాబాద్:
తెలంగాణ బీసీ రిజర్వేషన్ సాధన కోసం హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 72 గంటల నిరాహార దీక్ష తలపెట్టిన విషయం తెలిసిందే. ధర్నాచౌక్ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడటంతో దీక్షను విరమించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో కవిత దీక్ష విరమించారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ దీక్షను విరమిస్తున్నానని, లోకల్ బాడీ ఎన్నికలకు బీసీ రిజర్వేషన్ జరగకుండా వెళ్తే.. ఎన్నికలను ఎలా ఆపాలో తమకు తెలుసన్నారు. బీసీ బిల్లు సాధన కోసం తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.నిరాహార దీక్ష చేసేందుకు సాయంత్రం 5 గంటల వరకే పర్మిషన్ ఉండగా.. ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో ధర్నా చౌక్ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇదే సమయంలో భారీ వర్షం కురవడం, హైకోర్టు ఆదేశాలతో కవిత దీక్షను విరమించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయండి

### అప్పులపై వడ్డీ తగ్గింపును పరిశీలిస్తాం

### కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి

విశ్వంభర, ఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. "కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం" అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.

## కాళేశ్వరం నివేదికతో ఇబ్బందిలేదు



విశ్వంభర, ఎర్రవెల్లి:
కాళేశ్వరం అవకతవకలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు బహిర్గతమైన వేళ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలు జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్‌తో ఆయన సమావేశమయ్యారు. కేబినెట్‌కు కాళేశ్వరం నివేదిక అధ్యయన కమిటీ బ్రీఫ్ రిపోర్టు ఇవ్వనున్న నేపథ్యంలో ఆ అంశంపై సోమవారం భేటీలో ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే సర్కార్ కావాలనే కమిషన్ నివేదికను మీడియాకు లీక్ చేసిందని మాజీ మంత్రులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే గులాబీ బాస్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యం

ఏపీ సీఎం చంద్రబాబువిశ్వంభర, అమరావతి: విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం చేశారు.

# 'పరీక్షా పే చర్చ' కు అరుదైన ఘనత

విశ్వంభర, నేషనల్ బ్యూరో:
పరీక్షల సమయంలో విద్యార్థుల్లో భయాందోళన, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన 'పరీక్షా పే చర్చ' అరుదైన ఘనత సాధించింది. ఈ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు లో చోటు దక్కించుకుంది. ఈ విషయాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఎక్స్' వేదికగా షేర్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఘనత తనకు వ్యక్తిగతంగానూ ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ ఏడాది నిర్వహించిన 8వ ఎడిషన్ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమానికి నెల రోజుల్లోనే దాదాపు 3.53 కోట్ల మందికి పైగా రిజిస్ట్రేషన్లు చేసుకోవడం, 21 కోట్ల మందికి పైగా టీవీల్లో వీక్షించడంతో ఇది ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఈ చిరస్మరణీయ ఘనత సాధించిన వేళ ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులందరికీ అభినందనలు తెలిపారు.
ఈ మేరకు ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సిబ్బంది ఈ సర్టిఫికెట్‌ను అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, అశ్వినీ వైష్ణవ్, కేంద్ర సహాయ మంత్రి జితిన్ ప్రసాద, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. తాను క్యాబినెట్ మంత్రిగా ఉన్న కాలంలో ఇది రెండో గుర్తింపు అని ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. తాను కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిగా ఉన్న సమయంలో 2015 డిసెంబర్‌లో ఎల్పీజీ గ్యాస్ పంపిణీలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రత్యక్ష నగదు బదిలీ కార్యక్రమంగా చేపట్టిన 'పహల్' పథకానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ సర్టిఫికెట్ అందుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని పరీక్షా పే చర్చ ఒత్తిడి లేని, ఆనందకరమైన అభ్యాసం కోసం దేశ వ్యాప్తంగా ఓ పండుగలా మారిందన్నారు. పరీక్షల ఒత్తిడి తగ్గించడంతో పాటు వ్యక్తిగత పురోగతిని ప్రోత్సహించేలా ఈ విధానానికి రూపకల్పన చేసిన ప్రధాని మోడీకి హ్యాట్సాఫ్ అన్నారు. అలాగే, విద్యాసంబంధిత ఒత్తిళ్లను తగ్గించడంలో, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఈ కార్యక్రమం చూపే లోతైన ప్రభావాన్ని గుర్తించినందుకు గిన్నిస్ వర్లడ్ రికార్డ్స్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తల సమావేశంలో కన్నీళ్లు పెట్టుకున్న జగ్గారెడ్డి



విశ్వంభర, సంగారెడ్డి : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కార్యకర్తల సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి గురైన ఆయన గతాన్ని గుర్తు చేసుకుని కంటతడి పెట్టుకున్నారు.. నియోజకవర్గంలోని కొండాపూర్ మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2017 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ సమావేశాన్ని సంగారెడ్డి గ్రాండ్ గా నిర్వహించిన సందర్భాన్ని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఆ సమయంలో తన వద్ద డబ్బులు లేవని కష్టకాలంలో పార్టీ నాయకుడు ఆంజనేయులు తన భూమిని అమ్మి డబ్బు సహాయం చేశాడని గుర్తు చేసుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ నెల 7 జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి వివాహం సంగారెడ్డి పట్టణంలోని రామాలయం వద్ద నిర్వహించనున్నారు. పెళ్లికి కార్యకర్తలను ఆహ్వానించడంతో పాటు ఇతర పార్టీ అంశాలు చర్చించుకోవడానికి ముఖ్య కార్యకర్తల సమావేశం పెట్టారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కెసిఆర్ 10 ఏళ్ళ పాలన లో రాష్ట్రాన్ని నాశనం చేశారని.. కెసిఆర్ కుటుంబ షాక్ లకు రాష్ట్రంలో కాంట్రాక్టులు కూడా రాని పరిస్థితి ఉందన్నారు. లో ముఖ్య కార్యకర్తలను మండలాల వారీగా కలుస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తల కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్ళికి సాయం చేస్తానని.. ఫోన్ చేస్తే అందుబాటు లో లేడు అనడం కాదు.. నా పేరు చెబితేనే పనులు అయిపోతాయని భరోసా ఇచ్చారు.కార్యకర్తలంతా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం లో ని అన్ని పంచాయతీ లు కాంగ్రెస్ గెలవాలని దిశానిర్దేశం చేశారు. ఎంపీటీసీ లు, జడ్పీటీసి లు, మునిసిపాలిటీ ల్లో గెలిచి రావాలని.. మరో 8 ఏళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం అప్పులు చేయండి. ఆ అప్పులు ఎలా కట్టాలో నేనే చెబుతానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.

### అందరికీ అందుబాటులో ఉండేలా

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలం నిర్మించాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

విశ్వంభర, నల్లగొండః 5 బెడ్ రూములు, వీడియో కాన్ఫరెన్స్ హాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ గదులతో అత్యంత అదునాతన సౌకర్యాలతో నల్గొండపట్టణం నడిబొడ్డున నిర్మించిన నల్గొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మినిస్టర్ బంగ్లా కు “ఇందిరా భవన్” అని పేరు పెడుతున్నట్లు రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు.పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే ఒక్కడిదే కాదని అందరిదని ,రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్గొండకు వచ్చినప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. అందుకే ఈ కార్యాలయానికి “ఇందిర భవన్” అని నామకరణం చేసినట్లు వెల్లడించారు.నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నడుస్తున్నాయని, అంతేకాక ఆయా నియోజకవర్గాలలో కొత్త పనులు మంజూరయ్యాయని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గంలో తహసిల్దార్, ఎంపీడీవో ,పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్ పై సంతకం పెట్టారు. అలాగే నకిరేకల్ వంద పడకల ఆసుపత్రిని నవంబర్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా బ్రాహ్మణ వెల్లేములకు నీటిని నింపినట్లే నార్కెట్పల్లి పెద్ద చెరువును కూడా నీటితో నింపి పూర్వ వైభవం తీసుకువచ్చి, కట్టను పట్టిష్టపరచడమే కాక ,పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 15 రోజుల్లో టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నామన్నారు. కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రాహ్మణవెల్లేముల గ్రామపంచాయతీ భవనం దక్షిణ భారతదేశంలోనే ఆదర్శంగా ఉండేలా కట్టనున్నామని వెల్లడించారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో చింతపల్లి, నందిపాడు 2 బ్రిడ్జిలను హామ్ విధానంలో చేపట్టనున్నామని, పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రధాన రహదారి నుండి వై టి పి ఎస్ కు వెళ్లే రహదారి నిర్మాణానికి 260 కోట్ల రూపాయలతో టెండర్లు పూర్తి అయ్యాయని, భూసేకరణకు సంబంధించి 31 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు.హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, కింది భాగంలో సర్వీస్ రోడ్, మధ్యలో ఎన్‌హెచ్-65 మార్గం అనుసంధానమవుతుందని, దానిపైన మెట్రో రైలు మార్గం ఉంటుందన్నారు. ఈ విషయంపై ఈనెల 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఎలివేటెడ్ కారిడార్ కి సంబంధించి ప్రతిపాదనలతో పాటు, ఎన్ హెచ్ 65 ను 8 లైన్లలో విస్తరించడానికి డీపీఆర్ కూడా సిద్ధం చేశామన్నారు. విజయవాడ-హైదరాబాద్ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ని కూడా నల్గొండ మధ్యలో పోయే విధంగా మంత్రి నితిన్ గడ్కరీతో చర్చిస్తామన్నారు.నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉస్మానియా తర్వాత ఇదే అతి పెద్ద ఆసుపత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నల్గొండలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ చేశామని, డిండి ఎత్తిపోతల పథకానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే క్యాబినెట్లో ఏ ఎంఆర్ పి లైనింగ్ పనులకు జీవో వచ్చే విధంగా చూస్తామని, సంవత్సర కాలంలో లైనింగ్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 1000 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలోనే గంధ మల్ల పనులు చేపట్టనున్నమని చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎం ఫార్మసీ,ఎల్ఎల్ బి కోర్సులకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని,వచ్చే వారం మహాత్మా గాంధీ



యూనివర్సిటీలో ఎల్ఎల్ బి,ఎం ఫార్మసీ భవనాల నిర్మాణానికి టెండర్లు ఇచ్చే విధంగా వచ్చే క్యాబినెట్లో అనుమతి తీసుకుంటామని తెలిపారు.నల్గొండ పట్టణంలో లతీఫ్ సాబ్ దర్గా, బ్రహ్మంగారిమఠం పైకి వెళ్లేందుకు మంజూరు చేసిన ఘాట్ రోడ్ పనులు నడుస్తున్నాయని, రోప్ వే కూడా మంజూరైనట్లు మంత్రి తెలిపారు.శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడు బ్రిడ్జిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పూర్తి చేసేందుకు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే నల్గొండ మీదుగా గ్రీన్ఫీల్డ్ రహదారి కార్నర్ నుండి కాకుండా నల్గొండ మధ్యలో వెళ్లేలా చూడాలని కోరారు. బ్రాహ్మణ వెల్లేముల ,ఉడుమర్లవద్ద ఆర్వో బీసీలు మంజూరు చేయాలని కోరారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, మాజీ మున్సిపల్ అధికారులు చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

# ఇవ్వకపోతే రణరంగమే

### నాది రాజకీయ పోరాటం కాదు.. బీసీల ఆత్మగౌరవ పోరాటం

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

విశ్వంభర, తెలంగాణ బ్యూరోః బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ క్లారిటీ ఇవ్వాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ నగరంలోని ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఆమె 72 గంటల నిరాహార దీక్షకు దిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకవిత మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి అనేక పోరాటాలు చేసిందని.. ఇవాళ చేస్తున్న నిరాహార దీక్ష చరిత్రలో నిలిచిపోతుందని కామెంట్ చేశారు. ఆర్థికం గా, సమాజికంగా, రాజకీయంగా అన్ని వర్గాలు బాగుపడినప్పుడే.. తెలంగాణ రాష్ట్రం బాగుటుందని అన్నారు. తెచ్చుకున్న తెలంగాణలో రాజాధికారంలో ప్రతి వర్గానికి వాటా రావాలన్నారు. తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ ఉద్యమాలతో బీసీలకు సంబంధించి రెండు బిల్లులు చట్ట సభల్లో ఆమోదం పొందా యని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరాల్సిందేనని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని నేడు 72 గంటల నిరంతర నిరాహార దీక్ష చేపడుతున్నామని కవిత స్పష్టం చేశారు.

**ముస్లింల రిజర్వేషన్‌కు అసెంబ్లీలో బిల్లు పెట్టాలి..**

బీసీ రిజర్వేషన్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి పింపి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తోందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కానీ, కేంద్రం ఇది తమ పరధిలోకి రాదని తిరిగి రాష్ట్రానికి పంపే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ పరిణామాలను ప్రజలంతా గమనించాలని ఆమె పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతి అయితే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలు ఉన్నారా.. లేరాఅన్న విషయంపై క్లారిటీ ఇవ్వాలన్నారు. అలా చేస్తేనే బిల్లు ఆమోదంపై కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ఇక ముస్లింలకు అన్యాయం జరగకుండా సపరేట్‌గా అసెంబ్లీలో 10 శాతం రిజర్వేషన్ల బిల్లు పెడతామంటూ రాష్ట్ర ప్రభుత్వంప్రకటన చేయాలని బీజేపీ ఏం చేస్తుందో చూడాలని కవిత అన్నారు.

**దీక్షకు అనమతిచ్చేందుకు వణుకెందుకు..**

బీసీ రిజర్వేషన్ల బిల్లులపై కేంద్ర ప్రభుత్వం, గవర్నర్ సంతకం పెట్టకపోతే



ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని కవిత హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ విగ్రహం కోసం 48 గంటలు దీక్ష చేశామని.. ఆంధ్రావాళ్ల కంటే మీరు పాపం అయ్యారా అంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణలో ధర్నా చౌక్ ఓపెన్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో గప్పాలు కొడుతున్నారని.. మరి నేడు తెలంగాణ జాగృతి దీక్షకు పర్మిషన్ ఇవ్వడానికి సర్కార్‌కు వణుకెందుకని ప్రశ్నించారు. ధర్నా చౌక్ వద్ద 72 గంటలు నిరాహార దీక్షకు ఎట్టి పరిస్థితుల్లో అనుతించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్రంలో ఉన్న బీసీ బిడ్డలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల నుంచి గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కవిత అన్నారు.

**ఎక్కడైనా దీక్ష కొనసాగిస్తా.. ఆపే ప్రసక్తి లేదు..**

బీసీ రిజర్వేషన్ల కోసం తమిళనాడులో తొమ్మిదేళ్ల పాటు స్థానిక సంస్థల ఎన్నికలు జరగలేదని కవిత తెలిపారు. నాడు ఆ రాష్ట్రం పట్టుపట్టడంతోనే బీసీ రిజర్వేషన్లు సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. తెలంగాణ జాగృతి ఎప్పుడైనా శాంతియుతంగానే దీక్షలు చేసిందని తెలిపారు. 72 గంటలు పర్మిషన్ ఇవ్వకుండా నన్ను తీసుకువెళ్లి పోలీసు స్టేషన్, ఆస్పత్రిలో, ఇంట్లో అయినా సరే దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఏం మాట్లాడినా.. పట్టించుకోకుండా బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీలంతా ఏకం కావాలన్నారు. తనది రాజకీయ పోరాటం కాదని.. బీసీల ఆత్మగౌరవ పోరాటమని ఎమ్మెల్సీ కవిత నినదించారు.

### తెలంగాణకు మరో రెండు

# సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు

### కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో పనిచేయనున్న కేంద్రాలు

విశ్వంభర, హైదరాబాద్ః ఇప్పటికే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతోపాటుగా రక్షణ, వ్యవసాయ, బయోటెక్నాలజీ పరిశోధన రంగాల్లో అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకున్న హైదరాబాద్.. ఇకపై కీలకమైన క్రిటికల్ మినరల్స్ రంగంలోనూ అంతర్జాతీయ స్థాయి పరిశోధనలకు వేదిక కానుంది. క్రిటికల్ మినరల్స్ పై పరిశోధలనకోసం దేశవ్యాప్తంగా 7 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా.. అందులో రెండు తెలంగాణకు కేటాయించబడ్డాయి. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవ కారణంగానే తెలంగాణకు రెండు సీవోఈలు మంజూరయ్యాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వివిధ రంగాల్లో కీలకంగా ఉన్న క్రిటికల్ మినరల్స్ విషయంలో మునుపెన్నడూ లేనంత ప్రత్యేక కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. క్రిటికల్ మినరల్స్ సంపదను పెంచుకోవడం ద్వారా.. క్లీన్ ఎనర్జీ, మొబిలిటీ ట్రాన్సిషన్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, స్పేస్ తదితర రంగాల్లో కీలకమైన ప్రగతిని సాధించేందుకు వీలుకలుగుతుంది. అందుకే ఈ ఏడాది జనవరిలో ‘నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్’కు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇందుకోసం రూ.16,300 కోట్ల బడ్జెట్ కేటాయించడంతో పాటుగా.. వివిధ పీఎస్‌యూల నుంచి మరో రూ.18 వేల కోట్లను సేకరించి ఈ మిషన్ ను ముందుకు తీసుకెళ్లనున్నారు.ఈ మిషన్ లో భాగంగా దేశవ్యాప్తంగా 7 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటుచేయాలని కేంద్ర గనుల శాఖ నిర్ణయించింది. ఇందులో 4 ఐఐటీలు , 3 ఆర్ అండ్ డీ (రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్) కేంద్రాలున్నాయి.నాలుగు ఐఐటీల్లో.. ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ బాంబే, ఐఐటీ-ఐఎస్ఎం ధన్‌బాద్, ఐఐటీ రూర్కీ లు ఉండగా.. 3 ఆర్అండ్‌డి సెంటర్లలో.. భువనేశ్వర్ లోని సీఎస్ఐఆర్ %-% ఐఎంఎంటి (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్ అండ్ మెటీరియల్ టెక్నాలజీ), జంషెడ్‌పూర్ లోని సీఎస్ఐఆర్ %-% ఎన్ఎంఎల్ (నేషనల్ మెటలర్జికల్ లేబొరేటరీ) తోపాటుగా.. హైదరాబాద్ లోని నాన్-ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ( కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తోంది) ఉన్నాయి.ఈ నాలుగు ఐఐటీలు, మూడు ఆర్ అండ్ డిసెంటర్ల ద్వారా.. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ లక్ష్యాలను చేరుకునేందకు అవసరమైన పరిశోధనలు, సాంకేతికత అభివృద్ధికి బాటలు పడనున్నాయి.ఈ 7 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సెస్ కు కేంద్ర ప్రభుత్వం ద్వారా పరిశోధనల కోసం ఇచ్చే పథకాల ద్వారా నిధులు అందించనున్నారు. ఇవి కాకుండా.. ఆర్ అండ్ డి కోసం రూ.500 కోట్లు, అంతర్జాతీయ స్థాయి మానవ వనరుల అభివృద్ధి కోసం మరో రూ.500 కోట్లు ఇవ్వనున్నారు.ఇటీవలి కాలంలో ఐఐటీ హైదరాబాద్ శాస్త్ర, సాంకేతిక రంగంలో పరిశోధనల విషయంలో విశేషమైన ప్రగతిని కనబరుస్తోంది. ఇందులో భాగంగా పలు ప్రతిష్టాత్మక సంస్థలు, పారిశ్రామిక సంస్థలతో ఒప్పందాలు చేసుకుని పరిశోధనలను ముందుకు తీసుకెళ్తోంది. తాజాగా, 7 మార్చ్, 2025 నాడు సెంటర్ ఆఫ్ క్లీన్ కోల్ ఎనర్జీ అండ్ నెట్ జీరో ఏర్పాటు కోసం కోలిండియాతో ఒప్పందం చేసుకుంది.ఎన్ ఎఫ్‌టీడీసీ కూడా ఎలక్ట్రానిక్స్ రంగంలో పరిశోధనల్లో విప్లవాత్మక సంస్కరణలతో ముందుకెళ్తోంది. చిన్న సైజు లో ఉండి సమర్థవంతంగా పనిచేసే ఎలక్ట్రానిక్స్ పరికరాల అభివృద్ధి కోసం ఆల్టర్ మాగ్నెట్స్ ను ఈ సంస్థ అభివృద్ధి చేస్తోంది. ఫిజిక్స్, మెడికల్ ఇమేజింగ్, నేవిగేషన్ తోపాటుగా వివిధ రంగాల్లో అవసరమయ్యేలా సరికొత్త మ్యాగ్నెటోమెట్రీ విధానాన్ని కూడా ఈ సంస్థ రూపొందిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర సాంకేతికత లకు అవసరమయ్యే రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ కూడా ఈ కేంద్రం ద్వారా అభివృద్ధి చేయబడుతున్నాయి.ఇకపై ఐఐటీ హైదరాబాద్, ఎన్ ఎఫ్‌టీడీసీల ద్వారా క్రిటికల్ మినరల్స్ రంగానికి సంబంధించి కూడా విశేషమైన పరిశోధనలు జరగనున్నాయన్నారు. ధర్నా చౌక్ ప్రెస్ నోట్ కు యాడింగ్యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివ శంకర్ మాట్లాడుతూ,కాంగ్రెస్, బీజేపీ లు బీసీలను మోసం చేస్తున్నాయని అన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా ఆ రెండు పార్టీలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్సీ కవిత గారి పక్కన ఉన్న బీసీ నాయకులు అమ్ముడుపోయేవారని ఒక వ్యక్తి ఆరోపిస్తున్నారని.. కానీ ఆయనే బీఆర్ఎస్ లో ఒక పెద్ద నాయకుడికి కోటి రూపాయలకు అమ్ముడు పోయారని ఆరోపించారు. నిరాహారదీక్ష లో యూపీఎఫ్ కో ఆర్డినేటర్ అలకుంటల హరి, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో ఆర్డినేటర్లు ఎస్. విజయేందర్ సాగర్, గొరిగె నరసింహ, కుమారస్వామి, ప్రవీణ్ కుమార్, కోల శ్రీనివాస్, సల్వాచారి, రాచమల్ల బాలకృష్ణ, రామకోటి, ఎత్తరి మారయ్య,.సురేందర్, సదానంద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతానందన్ నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శం

### సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

విశ్వంభర, హైదరాబాద్ః సీపీఐ(ఎం) మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ అసాధారణ కమ్యూనిస్టు అని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు చెప్పారు. ఆయన ఎనిమిదో తరగతి వరకే చదివినా పార్టీ పొలిట్ బ్యూరో స్థాయికి ఎదిగారనీ, ముఖ్యమంత్రి పదవిని చేపట్టారని అన్నారు. ప్రజలను చదవడంలో, వారి సమస్యను అర్థం చేసుకోవడంలో, పోరాటాలను నిర్మించడంలో కీలక భూమిక పోషించారని వివరించారు. ఆయన నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శమని చెప్పారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విఎస్ అచ్యుతానందన్ సంస్మరణ సభ సోమవారం హైదరాబాదు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రాఘవులు, సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ప్రజల పట్ల, ఉద్యమం పట్ల అకుంఠిత దీక్షతో పనిచేశారని చెప్పారు, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీని విభేదించి 32 బయటకు వచ్చారని గుర్తు చేశారు. వారిలో చివరి వ్యక్తి అచ్యుతానందన్ కూడా మరణించారని వివరించారు. 17 ఏండ్ల వయస్సులోనే కమ్యూనిస్టు పార్టీలో చేరారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఎక్కువ కాలం పనిచేసిన వారిలో ఆయనొకరని చెప్పారు. సిద్ధాంతం, ఆశయం పట్ల జీవితాంతం నిరాశకు గురికాలేదన్నారు. పోరాటం ఆయన జీవితంలో అంతర్భాగంగా మారిందని అన్నారు. ప్రజల్లో మమేకమై పనిచేశారనీ, అందుకే ఆయన మరణించినపుడు అన్ని వర్గాల వారూ నివాళులర్పించేందుకు వచ్చారని గుర్తు చేశారు. కుట్టనాడులో వ్యవసాయ కార్మికులను ఐక్యం చేయడంలో విశేష కృషి చేశారని చెప్పారు. ఆయన సీఎంగా ఉన్నపుడు అధికార వికేంద్రీకరణను ప్రణాళికాబద్ధంగా చేపట్టారని అన్నారు. గ్రామాలను స్వతంత్ర ప్రభుత్వాలుగా మార్చారని వివరించారు. ఇది దేశానికే ఆదర్శమని చెప్పారు. ఫ్రీసాఫ్ట్వేర్ను అన్ని పాఠశాలల్లో అమలు చేశారన్నారు. కంప్యూటర్ విజ్ఞానం ప్రజలంతా వినియోగించుకుంటున్నారని వివరించారు. అధికారంలో ఉన్నా. ప్రతిపక్షంలో ఉన్నా పోరాటమే చేశారని అన్నారు. డ్రగ్స్ మాఫియా, అవినీతికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. ప్రజల కష్టాలను తొందరగా పసిగట్టి అక్కడికి వెళ్లేవారని చెప్పారు. ఏ నిర్ణయమైనా కష్టజీవులకు ఉపయోగమా?, దోపిడీదారులకు ఉపయోగమా? అనే కోణంలో ఆలోచించే వారని అన్నారు. మార్క్సిస్టు దృక్పథంతో ఆలోచించే వారనీ, సైద్ధాంతిక నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని వివరించారు. ఇప్పుడు కమ్యూనిస్టు ఉద్యమం సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. దేశంలో హిందూత్వ రాజ్య స్థాపన కోసం బీజేపీ మత విద్వేషాలను



రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నదని విమర్శించారు. ప్రతికూల పరిస్థితులున్న నిరుత్సాహపడొద్దని కోరారు. అమెరికా అల్లకల్లోలం అవుతుందనే ట్రంప్ బాధపడుతున్నారనీ, అందుకే వివిధ దేశాలపై సుంకాలు విధిస్తున్నారని విమర్శించారు. నిరాశ. వాతావరణాన్ని అధిగమించాలనీ, అచ్యుతానందన్ స్ఫూర్తితో పోరాడాలని కోరారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా

విశ్వంభర, అచ్చంపేట: భారత రాష్ట్ర సమితికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి బాలరాజు రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన ఆ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా ఉన్నారు.



# తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికీ అద్దం




పల్లెటూరి జీవితన్ని దోసిళ్ళకొద్దీ తాగిన అనుభవ సారాన్ని కథలుగా మలిచే అద్భుతమైన శిల్ప నైపుణ్యాన్ని పుణికి పుచ్చుకున్న వర్ధమాన రచయిత సాగర్ల సత్తయ్య. ఒక వ్యక్తి కవిగా, రచయితగా, సృజనశీలిగా మారడానికి మౌలికంగా ఉండవలసిన లక్షణం సహృదయత. అది సమృద్ధిగాగల సత్తయ్య అనతి కాలంలోనే సాహితీరంగంలో విస్తరిస్తూండటం శుభపరిణామం!

తెలంగాణ పాఠ్య పుస్తక నిర్మాణ నేపథ్యంలో సత్తయ్యతో తొలి పరిచయం ఏర్పడింది. అంతకు ముందే నా గురించి తెలుసుకున్న సత్తన్న నా మీద అభిమానం చూపించడం మచ్చలేని ప్రవర్తన, మాయ నెరుగని ప్రేమ మమ్మల్ని సన్నిహితుల్ని చేసింది. అది నా సాహిత్యం మీద తాను పరిశోధన (పి. హెచ్.ఎ.) చేసే స్థాయికి చేరడంతో మా అనుబంధం మరింత దృఢతరమైంది. ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే.

నిరంతర అధ్యయనం, పట్టుదల, జిజ్ఞాస అంకితభావం కారణంగా సత్తయ్య ఏ పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోయి, దానికి న్యాయం చేయడమే గాక గొప్ప గౌరవం తెచ్చిపెట్టడం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య. ఉపాధ్యాయుడిగా, రచయితగా, శిక్షకుడిగా, కార్యకర్తగా, సాహితీ కృషీవలుడిగా, వ్యవహార దక్షుడిగా, మిత్రునిగా, కవిగా ఏది చేసినా, ఏ కార్యం నిర్వహించినా, ఏ బాధ్యత తలకెత్తుకున్నా దానికి పరిపూర్ణ న్యాయం చేస్తాడు. ఇప్పుడు 'బర్కతి' విషయంలో అది మరోమారు ఋజువైంది. కవిగా తన తొలి ప్రయత్నంలోనే కంద మకరందాన్నందించి, షభాషని పించుకున్నారు. కుందెన వ్యాసాల నందించి మంచి విశ్లేషకుడనిపించుకున్నారు. ప్రస్తుతం బర్కతితో ఏ అర్కతు లేని కథా రచయిత అనిపించుకుంటున్నారు. బర్కతి చదివితే, నిజంగా మనసుకు బర్కతి అనిపిస్తది. సహృదయత పెరిగి, మామూలు మనిషి విలువైన మనిషిగా మారతాడు. ఇందులోని కథలు దేనికది వైవిధ్య భరితమై చదువరులను ఆమూలాగ్రం తమను అనుసరించేలా చేస్తాయి. పల్లె జీవనంలోని వృత్తులు - ప్రవృత్తులు కులాలు- కలకలాలు మనుషులు- మనస్తత్వాలు బంధాలు బంధుత్వాలు సంస్కృతి - సంప్రదాయాలు బర్కతిలో ఇగి చెడకుండా కాపాడబడ్డాయి. భాషలోని యాస పొలమారకుండా వ్యక్తీకరించబడింది. పల్లె గూటిలో రెక్కలు తొడుక్కొని ఎక్కడెక్కడికో ఎగిరి పోయిన పక్షులు ఈ కథలు చదివితే రెక్కలు కట్టుకొని సొంతగూటిని తడుముకోడానికొస్తాయి. తడి ఆరిన గుండెల్లో ప్రేమ, కరుణ, ఆత్మీయత, అనుబంధమనే ఆర్ద్రతలను నిండుగా నింపుకొంటాయి. ఇది సామాజిక జీవన చిత్రాన్ని సౌందర్య భరితం చేస్తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

కులాలకతీతంగా వరసలు కలుపుకొని ఆత్మీయంగా మాట్లాడే లచ్చమ్మ, నర్సమ్మ, ఈరమ్మ, బల్రాములు. నర్సిరెడ్డి, అంజమ్మ, నరేశు, సరిత, మస్కూరు మల్లేశం, కుమ్మరి మారయ్య, సాకలి మల్లయ్య, మేతరి చంద్రయ్య, సువర్ణ, వీరయ్య, పర్శ రాములు, సిద్దయ్య, ఈదమ్మ, లచ్చుం పతి, శంకరమ్మ, మంగమ్మ, కళ్యాణి, శివాని, యాదగిరి, రఘునాథం, పార్తక్క, పిచ్చమ్మ, శ్రీకాంత్, శ్యామ్, రాజమల్లు, అనిత, బిక్షపతి, అశోకు, సైదమ్మ, రాములు, సాలమ్మ, ముత్తమ్మ, లలితమ్మ, ఆనంద్, కావ్య, అరుణ, శేఖర్, శిరీష, నాగభూషణం, నారాయణ, ప్రశాంత్, చంద్రకళ.... ఈ పేర్లన్నీ మనల్ని పల్లెటూళ్ళోకి లాక్కొనిపోతాయి.

ఆడకట్టు, ఇంటి గల్మట్ల, జగిట్ల, పసుల కొట్టం, గొర్ల దొడ్డి, కుమ్మరి ఆము, సెలక, నింబాయి కట్ట, శిలక్కొయ్య, ఎనుగు, పత్తి బోరాలు, ఎన్నుగర్ర, గుడిసె, సల్ప, అటికె, పేర్పు, కంచుడు, దొంతులు, కాగులు, పట్వ, రైక మడుపు, గన్నసారం అంచుదోతి, గోరుగాలు, చిమ్మట, జకుముక సంచి, జువాలు, దుడ్డు కర్ర, గొల, జాలరి, గొట్టెకొదుమ, గడ్డిపోస, ఈపుల సర్శి పంపుడు, ఒట్టి చాప, ఉప్కె దొంతులు, మేరోళ్ళ ఈ పదసంపద అంతా మనల్ని గ్రామంలోని మూలమూలల్ని తడుముకునేట్లు చేస్తది.

బొచ్చెడైంది, గడ్డెదురబోకడ, సైసూడు, ఇశార, పాలశేర్లు, కసిరిచ్చుడు. బరువు దింపుడు, వైనం, కూసుండు, పొద్దూకంగ, సుతలాయించు, శనార్తి, ఆగమైతది, జల్ల బట్టుడు, బలిచల్లుకునుడు, షికారి జూపుడు, ఎతశిత, పొతం జేసుడు, రంది, విడిగాయితం పంచాయితీలు, తరీకెమ్మటి, సాదుకునుడు అల్కగ జెప్పుడు, నాదాన్ ఐతది, నాకా పెట్టుడు, చెల్కలు తేటగ జేసుకునుడు, పొంకనాలు గొట్టుడు, ఎల్లుదల, పిందార పెట్టుడు, బువ్వాళ్ళ, ఒడిసింది, దేవుడు చెప్పేటాయన, పల్లికిలిస్తూ, దునుకుడు, అర్సుకునుడు కొసెల్లనియ్య, ఎగబడి పోకడ, రసరస, శీదర, రేకల్ బారుడు, సాగొచ్చుడు, కూలవడ్డ, కక్క పోపిచ్చుడు, నిమ్మలం..... మొదలైన సందర్భాలు మనల్ని దృశ్యాల్లో భాగస్వాములను చేస్తాయి.

కథల్లోని ఇతివృత్తాలన్నీ పేద, దిగువ మధ్యతరగతి, అక్కడక్కడ మధ్యతరగతి నేపథ్యంగా ప్రాణం పోసుకున్నవే. సంఘటనలు, పల్లెటూళ్ళు తరచూ మనకు తారసపడేవే. పాత్రలు మన చుట్టూ తిరుగుతున్నవే. సంభాషణలు అత్యంత సహజమైనవే. వర్ణనల్లో భావచిత్రాలతో పాటు అంతః సంఘర్షణలు మనల్ని కదిలిస్తాయి. కొన్ని సందర్భాల్లోకంటతడి పెట్టిస్తాయి కొన్ని సందర్భాల్లో అబ్బుర పరుస్తాయి ఒక్కొక్క సారి జాలి గొలుపుతాయి మరికొన్ని సార్లు పేగుల్ని మెలిపెట్టిస్తాయి. పల్లెటూళ్ళో తల్లిదండ్రులు తొందరపడి పదోతరగతి చదువుతున్న ఆడపిల్ల పెండ్లి బలవంతంగా చేస్తారు. మంచోడనుకున్న మొగుడు అవకాశ వాదం నిచ్చెనెక్కి భార్యను తన్నేస్తాడు. గర్భస్రావమై కష్టాన్ని భరించలేక, తలిదండ్రులకు చెప్పుకోలేక సతమతమైతున్న 'సరిత' ను ఆమెకు చదువుచెప్పిన గురువు వాత్సల్యంతో అండగా నిలుస్తాడు. అజ్ఞానానికి, అన్యాయానికి చదువే 'పరిష్కార' మని చెప్పే కథ ఇది. పండుగలకు, పబ్బాలకు, పెండ్లిల్లకు కూడా లోకువైన కులవృత్తులు అంతో ఇంతో బోనాలకాడ మాత్రం మిగిలున్నాయి. ఈ నేపథ్యంలో కులవృత్తి చేసుకునే చాకలి, మంగలి, ఊరడి, మస్కూరు, డప్పు పనిమంతుల వెతను గుండె కదిలించేటట్లు విశ్లేషించిన కథ ఊరబోనాలు. ఇందులోనూ వర్గభేదం మీద ఒక ప్రశ్న సంధించి వదిలారు రచయిత.

నమ్మకంతో పాటే మూఢనమ్మకం. భయంకొద్దీ దేవునికి మొక్కే మనిషి దయ్యానికి కూడా సాగిలబడతాడు. ఈ బలహీనతను సొమ్ము చేసుకుంటూ 'బర్కతి' కోసం వచ్చిన అమాయకులకు కుచ్చుటోపీ పెట్టి, అది తన 'బర్కతి' గా మార్చుకునే వంచక శిఖామణి కథ 'బర్కతి'.

భార్యాభర్తల మధ్య పరస్పరానురాగాన్ని పదిలంగా కాపాడుకోవాలనే హెచ్చరిక 'తశ్వ'. పసితనం వాడక ముందే పెండ్లి సంతకు పశు వులుగా మారడాన్ని అడ్డుకునే 'ఓ పువ్వు పూసింది' కథ మూరు?లైన తలిదండ్రులకు చెంపపెట్టు. దేశమనే గుడిసెకు 'ఎన్నుగర్ర' వంటి రైతు జీవితానికి గొడ్డలిపెట్టువంటి వడ్డీ వ్యాపారుల కథను కన్నీళ్ళు పెట్టించేలా చిత్రించారు రచయిత. కొందరి జీవితాలు కులవృత్తితో ఎంతగా మమైకమైపోయి ఉంటాయో గుండెలు పిండేసే ముగింపుతో చెప్పిన కథ 'సారె!

గొర్రెల కాపరుల (పెంపకం దార్ల) జీవితాలను కళ్ళకు కట్టేలా వర్ణించిన కథ 'తోడేళ్ళు'. తోడేళ్ళకంటే భయంకరమైన' దళారీలకు గొర్రెల కంటే తేలికగా దొరికి, తప్పించుకోలేక విలవిలలాడే గొల్ల కుర్మల కథ ఇది. ఈ విధంగా మనుషుల్లోని బలహీనతలు, వంచకులకు తేలికగా దొరికి విలవిల్లాడే అమాయకుల జీవితాలను చిన్నచిన్న సంఘటనలతో, సహజత్వం ఉట్టి పడేలా చిత్రించిన 'బర్కతి ' కథలు సాహిత్య చరిత్రలో నిలిచిపోతాయి.

ఇందులో తెలంగాణ యాసను ప్రకటించే, క్రియా పదాలతో పాటు ఉర్దూకలగలిసి తెలుగులో రూపం మార్చుకున్న పదాలు, అచ్చమైన తెలుగు పదాలు, జాతీయాలు, అడుగడుగున మన అస్తిత్వాన్ని చాటుతూండటం సత్తయ్య సాధించిన గొప్ప ప్రయోజనం

ఉదహారణకు..."అంతగనం, ముల్కశీర (మృగశిర) కార్తి, దిష్టితాకింది అంటే దిగదాగింది అంటరు, బరువు దింపుకునుడు, నోట్ల తడిలేనోళ్ళ, మత్లావు (మతలబు. సమాచారం) జెప్పి పోవాలె, ఆగమయ్యింది, చెరో దిక్కు జోపుడు, రంది జొరవడ్డది, ఆడిదానికి లొంగితే కాళ్ళదాక ఒంచుకుం టది, ఎత శితలేదు, చేతుల ఏకాన లేదు (ఏక్ అణా = ఒక్క అణా ఏకాన గవ్వలేదు), గాయితం పంచాయితీ (విడాకుల పంచాయితీ), ఇగురం గల్లోడు, ఇంటింటికి మంటి పొయ్యే, నాదాన్ (బలహీనం) ఐతది, పొంకనాలు (గొప్పలు) గొట్టుడు, దూప అయినప్పుడే బాయి తవ్వుకునుడు, ముందల మురిసినమ్మ పండుగ గుర్తెరగదు, ఎన్నుగర్ర ఇరిగిన గుడిసె, పిందార పెట్టుడు, పొతంజేసుడు, అర్కతికి రావు బర్కతికి రావు, బువ్వాళ్ళ, చెట్టు వేసుకోవడం, రాసంగము, పావు రంగ సాదుడు..." ఇట్లా ఎన్నో రాశి పోసిండు. రాశి లో తక్కువగా కనిపించినా, వాసిలో మాత్రం రచయితను ఎంతో ఎత్తులో నిలబెట్టగల కథలు 'బర్కతి'. మనుషు ల్లో అడుగంటి పోతున్న మాన వత్వాన్ని బయటికి తెచ్చే బోరుబావి లాంటి కథలివి. కథా రచయి తగా సాగర్ల సత్తయ్యకు ఇది తొలి అడుగు. భవిష్యత్తులో ఈ రచయిత నిర్మించబోయే అద్భుతమైన కథా హార్మ్యానికి పునాది వంటిది. ఈయన భవిష్యత్తులో తెలుగుకథకు చెరగని చిరునామాగా నిలువ గలరని విశ్వ సిస్తూ, ఆ మార్గంలో అప్రతిహత ప్రయాణం కొనసాగించాలని ఆశ పడుతున్నాను.



-దోరవేటి
ప్రముఖ
సాహితీవేత్త
8978871961

## ఆ దేశానికి ఇచ్చుడు లేదు.. పుచ్చుకోవడమే..



ఇవ్వడం ఏమిటి!? అలాంటిది కుదరదు గాక కుదరదు. ఇచ్చేది ఏమీ లేదు, ఉండదు. పుచ్చుకోవడమే దాని లెక్క, నైజం. ఇవ్వడం అనే బుద్ధి దానికి ఎప్పుడూ,ఎనాడూ లేదు. ఇచ్చి పుచ్చుకోవడం అనే సార్వత్రిక సామాజిక విలువ, నీతి అనే వాటికి అది పూర్తిగా వ్యతిరేకం. దానికి అలాంటి బుద్ధి, ఉద్దేశ్యాలు ఉన్నట్లుగా ఒక్క దాఖలా కూడా చరిత్రలో లేదు. దానికి సంబంధించిన అన్ని బంధాలు, సంబంధాల్లో కేవలం పుచ్చుకోవడం మాత్రమే ఉన్నది. ఎవరితోనైనా, ఏ దేశంతోనైనా దాని బంధంలో స్వీయ ప్రయోజనం మాత్రమే ఉన్నది. అలాగే కొనసాగుతుంది కూడా. దానికి అంతా, అన్నీ వ్యాపారమే. దాని చరిత్ర అంతా రక్తసిక్తమైనదే. దానితో స్నేహం చేసిన ఏ దేశం కూడా ఇప్పటి వరకు బాగు పడిన దాఖలాలు లేవు. దానితో స్నేహం చేసిన ఏ దేశమైనా అప్పుల ఊబిలో కూరుకుపోవలసిందే. అవసరం ఉన్నా లేక పోయినా ఆ దేశం తయారు చేసే వస్తువులు,సేవలు, ఆయుధాలను కొని తీరవలసిందే. వాటిని కొనుగోలు చేయకపోతే ఆ దేశంపై అంతర్జాతీయ ఆంక్షలు అమలౌతాయి. ఆ దేశానికి అవసరమైన ఆహార పదార్థాల సరఫరా నిలిచి పోతుంది. దీంతో ఆ దేశ ప్రజలు ఆకలితో మాడి చావ వలసిందే. అలా దానితో స్నేహం చేసిన దేశం అంతర్జాతీయ అవసరాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొని తీరవలసిందే. అనివార్యంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని తీరవలసిన పరిస్థితే ఆ దేశానికి ఎదురవడం మాత్రం ఖాయం. ఇండియా అయినా పాకిస్థాన్ అయినా ఉక్రెయిన్ అయినా ఏదైనా యూరోపియన్ దేశమైనా దానికి ఒకటే లెక్క. సదరు దేశంతో స్నేహం, బంధంతో ప్రయోజనం, లాభం ఏమిటి? అనేది మాత్రమే ప్రమాణం. అదే అదే ప్రపంచ పెద్దన్నగా కొనసాగుతున్న అమెరికా. రెండవ ప్రపంచ యుద్ధం %ళ1945ర%లో జపాన్ %ళ%హీరోశిమా,నాగసాకీ నగరాలు%ర%పై అణు బాంబులు వేసిన నాటి నుంచీ ప్రపంచంపై పెత్తనం చేస్తున్నది. ఇప్పుడు ఆ దేశానికి అతి విచిత్రమైన ఒకాయన అధ్యక్షుడయ్యారు. ఒకాయనను తన స్నేహితుడు అని ప్రకటిస్తారు. ఎంతో ఆత్మీయుడు అంటారు. మరుక్షణమే అతడు తన శత్రువు అని ప్రకటిస్తారు. ఆయన వల్ల ఇప్పుడు అనేక దేశాలు అనేక ఇబ్బందులు, ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. ఆయనే అతి అరుదైన విచిత్ర ప్రవృత్తి కలిగిన అపరిచితుడు.

గందె గోవర్ధన్




## కార్పొరేట్ ఉద్యోగుల్లో హెల్త్ రిస్క్

ఒక ఉద్యోగి ఆరోగ్యం వ్యాపార వృద్ధిని ప్రభావితం చేస్తుంది. అదేవిధంగా ఒక కంపెనీ మెరుగ్గా కొనసాగితే అది జాతీయ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగుల్లో దీర్ఘకాలిక అనారోగ్యాల కారణంగా భారతీయ కార్పొరేట్ రంగం ప్రతి ఉద్యోగికి సంవత్సరానికి రూ. లక్షకు పైగా నష్టపోతోందని ఓ అధ్యయనం తెలిపింది. అదే కంపెనీలు నిర్మాణాత్మక వెల్‌నెస్ కార్యక్రమాల కోసం ఖర్చు చేయడం ద్వారా 3-4 రెట్లు రాబడిని ఇస్తాయని అభిప్రాయపడింది. అయితే, గత కొంతకాలంగా కార్పొరేట్ రంగంలో ఉద్యోగుల ఆరోగ్యం ఆందోళనకు గురిచేస్తోంది. ఒత్తిడితో కూడిన పనివిధానం, అనారోగ్యానికి గురిచేసే జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వల్ల పలు రకాల రోగాలను వారు ఎదుర్కోవాల్సి వస్తోంది. పరిశ్రమల సంఘం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ), బెంగళూరుకు చెందిన డిజిటల్ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫామ్ మెడిబడ్డీ సంయుక్తంగా విడుదల చేసిన 'వర్క్‌ప్లేస్ హెల్త్ రీఇమాజిన్డ్: కార్పొరేట్ ఇండియాస్ రెడినెస్ ఫర్ డిజిటల్ హెల్త్ లీడర్‌షిప్' నివేదిక ప్రకారం, దేశంలోని ఉద్యోగులలో పెరుగుతున్న అనారోగ్యాపై కీలక విషయాలు వెల్లడించింది. ముఖ్యంగా యాజమాన్యాలు ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరాన్ని హైలైట్ చేసింది. ప్రస్తుతం ఉన్న ధోరణి కొనసాగితే ఉద్యోగులలో ఎక్కువ మంది దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని అధ్యయనం వార్నింగ్ ఇచ్చింది. దానివల్ల ఉద్యోగుల్లో ఉత్పాదకత, జీవన నాణ్యత ప్రభావితం అవుతుందని తెలిపింది. మారుతున్న పని విధానం కారణంగా 70 శాతం కంటే ఎక్కువ మంది ఉద్యోగులు కనీసం ఒక జీవనశైలి సంబంధిత ఆరోగ్య ప్రమాదాన్ని కలిగి ఉన్నారు. అయితే 20 శాతం మంది కంపెనీలు మాత్రమే ఉద్యోగులకు సాధారణ ఆరోగ్య పరీక్షలను అందిస్తున్నారు. ఉద్యోగుల్లో ఈ ప్రమాదాన్ని తగ్గించేందుకు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని అధ్యయనం సూచించింది. తరచూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చవచ్చని తెలిపింది.

నివేదికలోని ముఖ్యమైన అంశాలు..



- 61 శాతం మంది ఉద్యోగులు అధిక బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ), 21 శాతం మంది అధిక షుగర్ స్థాయిలను ఎదుర్కొంటున్నారు. ఇది మధుమేహం వచ్చే ప్రమాదాన్ని సూచిస్తుంది.
- 15 శాతం మంది ఉద్యోగులకు అధిక రక్తపోటు ఉంది. అయితే 33 శాతం మందిలో అధిక కొలెస్ట్రాల్ వల్ల హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.
- జీవనశైలి వ్యాధుల్లో ఊబకాయం, మధుమేహం, రక్తపోటు ఉన్నాయి. ఇవి సరిగాలేని జీవనశైలి, సరైన ఆహారం తీసుకోకపోవడం, ఒత్తిడి వల్ల వస్తాయి.
- ఉద్యోగుల్లో ఈ రకమైన అనారోగ్య ప్రమాదం కారణంగా ఉద్యోగి ఉత్పాదకతపై ప్రభావం ఉంటుంది.

కంపెనీల బాధ్యతలు..

- ఈ అధ్యయనం ఉద్యోగి శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే వనరులు అందించాల్సిన ప్రాముఖ్యతను సూచిస్తోంది.
- ఉద్యోగి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం కంపెనీల యజమానులు ఆరోగ్య పరీక్షలు, ఫిట్‌నెస్ కార్యక్రమాలు, ఒత్తిడికి సంబంధించిన వర్క్‌షాప్‌లు నిర్వహించాలి.
- ఉద్యోగి ఆరోగ్యం, శ్రేయస్సులో పెట్టుబడి ద్వారా, యజమానులు ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించవచ్చు, ఉత్పాదకతను, వ్యాపార పనితీరును మెరుగుపరచవచ్చు.

## లైట్‌గా తీసుకోకండి.. జాగ్రత్తలు పాటించండి





వర్షాకాలంలో జనాలు తరచూ జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. కొంతమంది వీటిని చాలా లైట్‌గా తీసుకొని, అవి తీవ్రరూపం దాల్చిన తర్వాత అనేక అవస్థలు పడుతారు. ఈ జలుబు, దగ్గు విషయంలో ముందు నుంచే అప్రమత్తత పాటిస్తే సమస్య తీవ్రత తగ్గుతుంది. అసలు ఈ సమస్యల బారిన పడకుండా ఉండేందుకు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, జలుబు, దగ్గు దరిదాపుల్లోకి రాకుండా ఎలా నివారించాలో పరిశీలిద్దాం. వర్షకాలంలో గాలిలో ఉండే వైరస్‌లు, బ్యాక్టీరియా చురుగ్గా మారతాయి. వీటి ద్వారా ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదం పెరుగుతోంది. ఈ ఇన్ఫెక్షన్‌ల బారిన మొదటపడేది బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు, వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే పలు రకాల వ్యాధులతో అవస్థలు పడుతున్నవారు. పదేపదే ఇలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ల బారిన పడినప్పుడు శరీరంలోని రోగనిరోధక శక్తి బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఈక్రమంలో శరీరం అలసిపోయినట్లు అనిపించి, ఎలాంటి పని చేయాలనిపించదు. జలుబు, జ్వరం తగ్గకుండా ఇలానే కొనసాగితే, శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా మారుతుంది. ఇది నిద్రపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చికిత్స తీసుకోవడం ముఖ్యం. వర్షాకాలంలో జలుబు, దగ్గు నుంచి రక్షించుకోవడానికి వైద్యులు పలు సూచనలు చేశారు. ముందుగా వర్షంలో తడిసిపోకుండా చూసుకోవాలి, ఒకవేలా తడిచినా వెంటనే దుస్తులు మార్చుకోవాలి లేకుంటే.. వేడి నీటితో స్నానం చేసి పొడి దుస్తులు ధరించాలి. శరీర ఉష్ణోగ్రత పెంచేందుకు పసుపు పాలు, తులసి-అల్లం టీ లేదా కషాయం వంటి పానీయాలు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగే తేలికపాటి, వేడి ఆహారాన్ని తినండి, చల్లని వస్తువులను తీసుకోవడం తగ్గించాలని సూచించారు. సమస్య తీవ్రతరం అయితే వెంటనే వైద్యుడిని కలిసి చికిత్స తీసుకోవడం ముఖ్యం.

## మీరు తరచూ చేసే వంటల్లో చింత పండు కన్నా చింత కాయలనే ఎక్కువగా వాడండి.. ఎందుకంటే..?

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల



ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది. చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్ధకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్ధకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి.

## అదరగొట్టిన సిరాజ్.. ఐదో టెస్ట్‌లో
# భారత్ విజయం.. సిరీస్ డ్రా

లండన్: ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కెన్నింగ్టన్ ఓవెల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 367 పరుగులకే ఆలౌట్ చేసి.. 6 పరుగుల తేడాతో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. దీంతో ఈ సిరీస్‌ని 2–2 తేడాతో డ్రా చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేసిన భారత్.. ఇంగ్లండ్‌కు 374 పరుగుల విజయలక్ష్యాన్ని ముందుంచింది. అయితే నాలుగో రోజు ఆటలో హ్యారీ బ్రూక్, జో రూట్‌లు శతకాలు సాధించి.. మ్యాచ్‌ని ఏక పక్షం చేసే ప్రయత్నం చేశారు. కానీ, భారత బౌలర్లు ఆ జోడీని ఔట్ చేయడంతో మ్యాచ్‌పై భారత్‌కు ఆశలు నిలిచాయి. అయితే నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 339/6 పరుగులు చేసింది. ఐదో రోజు విజయానికి ఇంగ్లండ్‌కి 35 పరుగులు అవసరం కాగా, భారత్ (%ుమ్ఖుఎ ×అుఉఖు%) మరో నాలుగు వికెట్లు తీయాల్సి ఉంది. ఐదో రోజు జెమీ ఓవర్టన్ బౌండరీలతో ఇన్నింగ్స్‌ని ప్రారంభించాడు. అయితే ఆ తర్వాత సిరాజ్ ఓవర్‌లో జెమీ స్మిత్(2) ఔట్ అయ్యాడు. అనంతరం జెమీ ఓవర్‌టన్(9)ను కూడా సిరాజ్ పెవిలియన్ చేర్చాడు. ఈ దశలో మ్యాచ్‌లో భారత్ విజయం సాధిస్తుందని అంతా భావించారు. కానీ, గస్ అట్కిన్సన్ మ్యాచ్‌ని ఉత్కంఠభరితంగా మార్చాడు. ముఖ్యంగా ప్రశిద్ధ్ బౌలింగ్‌లో టంగ్(0) ఔట్ కావడంతో క్రిస్ వోక్స్ గాయాన్ని సైతం లెక్క చేయకుండా బ్యాటింగ్‌కి వచ్చాడు. ఈ క్రమంలో వోక్స్‌కి స్ట్రైక్ రానివ్వకుండా అట్కిన్సన్ అంతా తానై బ్యాటింగ్ చేశాడు. ముఖ్యంగా సిరాజ్ బౌలింగ్‌లో



సిక్సు కొట్టడంతో మ్యాచ్‌లో మరింత టెన్షన్ పెంచాడు. అలా రెండు ఓవర్లు చివరి బంతికి సింగిల్ తీస్తూ.. స్ట్రైక్‌ని తనవైపే ఉంచుకున్నాడు. అయితే చివరికి అతను సిరాజ్‌కే దొరికిపోయాడు. సిరాజ్ వేసిన 86వ ఓవర్ తొలి బంతికే అట్కిన్సన్(17) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీంతో ఈ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బౌలింగ్‌లో సిరాజ్ 5, ప్రశిద్ధ్ 4, ఆకాశ్‌దీప్ ఒక వికెట్ తీశారు. ఈ విజయంతో భారత్ 2–2 తేడాతో సిరీస్‌ను సమం చేసింది. ఐదో టెస్ట్‌లో మహ్మద్ సిరాజ్‌కి (రెండు ఇన్నింగ్స్‌లో కలిపి తొమ్మిది వికెట్లు) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కగా.. శుభ్‌మాన్ గిల్, హ్యారీ బ్రూక్‌లకి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది.

# నిరాశే మిగిల్చాడు..
## కరుణ్ నాయర్ కెరీర్ ముగిసినట్టేనా?

లండన్: ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సుదీర్ఘ టెస్టు సిరీస్‌లో టీమిండియా స్టార్ ఆటగాడు కరుణ్ నాయర్ పేలవమైన బ్యాటింగ్‌తో నిరాశ పరిచాడు. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు రిటైర్మెంట్ ప్రకటించడంతో బ్యాటింగ్‌ను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కరుణ్ నాయర్‌ను ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపిక చేశారు. పెద్దగా అనుభవం లేని ఆటగాళ్లతో బరిలోకి దిగిన భారత జట్టుకు నాయర్ పెద్ద దిక్కుగా ఉంటాడని, మెరుగైన బ్యాటింగ్‌తో అలరిస్తాడని టీమ్ యాజమాన్యం భావించింది. కానీ నాయర్ మాత్రం తన స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచడంలో విఫలమయ్యాడు. నాలుగు టెస్టులు ఆడిన కరుణ్ కేవలం ఒక్కసారి మాత్రం అర్ధ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. మిగతా అన్ని ఇన్నింగ్స్‌లలోనూ నిరాశ పరిచాడు. సహచర ఆటగాళు యశస్వి జైస్వాల్, రాహుల్, శుభ్‌మన్, రిషబ్, జడేజా, వాషింగ్టన్ తదితరులు మెరుగైన ప్రదర్శన చేసిన సిరీస్‌లో ఎంతో అనుభవజ్ఞుడైన నాయర్ మాత్రం పూర్తిగా నిరాశ పరిచాడు. భారీ ఆశలు పెట్టుకున్న అతను పేలవమైన బ్యాటింగ్‌తో తేలిపోయాడు. నాయర్ వైఫల్యం టీమిండియా బ్యాటింగ్‌పై బాగానే ప్రభావం చూపిందని చెప్పాలి. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి ఔరా అనిపించిన కరుణ్ నాయర్ జాతీయ జట్టు తరఫున మాత్రం ఆ జోరును కొనసాగించలేక పోయాడు. వరుస వైఫల్యాలు చవిచూస్తున్నా అతనిపై కెప్టెన్, ప్రధాన కోచ్‌లు నమ్మకాన్ని ఉంచారు. కానీ నాయర్ మాత్రం వారి అంచనాలను తలకిందులు చేస్తూ పూర్తిగా నిరాశ పరిచాడు. గతంలో ఇంగ్లండ్‌పైన



ట్రిపుల్ సెంచరీతో అదరగొట్టిన నాయర్ ఈ సిరీస్‌లో మాత్రం ఒక్కసారి కూడా మూడెంకెల స్కోరును అందుకోలేక పోయాడు. చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో మాత్రమే నాయర్ కాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేశాడు. ఈసారి (53) పరుగులు సాధించాడు. మళ్లీ విఫలమయ్యాడు. జట్టును ఆదుకుంటాడని భావించగా 17 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. ఈ సిరీస్‌లో నాయర్ 8 ఇన్నింగ్స్‌లలో 25.62 సగటుతో కేవలం 205 పరుగులు మాత్రమే చేశాడు. గిల్, యశస్వి, సుదర్శన్, వాషింగ్టన్ సుందర్ వంటి అనుభవం లేని బ్యాటర్లు కూడా నాయర్ కంటే ఎక్కువ పరుగులు సాధించడం గమనార్హం. దీన్ని బట్టి నాయర్ ప్రదర్శన ఎంత పేలవంగా సాగిందో ఊహించుకోవచ్చు. ఇక ఇంగ్లండ్ సిరీస్‌లో ఘోర వైఫల్యం చవిచూసిన నాయర్‌కు సెలెక్టర్లు మరోసారి అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

# కెప్టెన్‌గా కేన్ విలియమ్సన్

ఇంగ్లండ్‌లో జరిగే హండ్రెడ్ లీగ్‌లో లండన్ స్పిరిట్ ఫ్రాంచైజీ కెప్టెన్‌గా న్యూజిలాండ్ స్టార్ ఆటగాడు కేన్ విలియమ్సన్ నియమితుడయ్యాడు. కేన్ డాన్ లారెన్స్ నుంచి ఈ బాధ్యతలను చేజిక్కించుకున్నాడు. కేన్ హండ్రెడ్ లీగ్‌లో ఆడటం? ఇదే మొదటిసారి. హండ్రెడ్ 2025 రేపటి నుంచి (ఆగస్ట్ 5) ప్రారంభం కానుంది. లండన్ స్పిరిట్ సీజన్ తొలి మ్యాచ్‌లో ఓవల్ ఇన్విన్సిబుల్స్‌తో తలపడనుంది. లండన్ స్పిరిట్‌లో కేన్‌తో పాటు డేవిడ్ వార్నర్, జేమీ ఓవర్టన్, లియామ్ డాసన్, ఆస్టన? టర్నర్, జేమీ స్మిత్, ఓలీ పోప్, రిచర్డ్ గ్లీసన్, లూక్ వుడ్, ఓల్లీ స్టోన్ లాంటి అంతర్జాతీయ ప్లేయర్లు ఉన్నారు. కాగా, ఈ సీజన్ మొత్తం ఇంగ్లండ్‌లోనే గడపనున్న కేన్ విలియమ్సన్.. టీ20 బ్లాస్ట్, కౌంటీ ఛాంపియన్‌షిప్ టోర్నీల్లో మిడిల్‌సెక్స్ జట్టుకు ఆడతాడు. కేన్ మామ మిడిల్‌సెక్స్ తరఫున కూడా ఇటీవలే అరంగేట్రం చేసి ఈ సీజన్‌లోనే రెండు సెంచరీలు బాదాడు. కేన్ గతకొంతకాలంగా న్యూజిలాండ్ జట్టు దూరంగా ఉన్నాడు. మిడిల్‌సెక్స్, లండన్ స్పిరిట్‌తో ఉన్న



కమిట్‌మెంట్స్ కారణంగా జాతీయ జట్టుకు అందుబాటులో లేడు. న్యూజిలాండ్ జట్టు ప్రస్తుతం జింబాబ్వేలో పర్యటస్తుంది.

# సూర్య భాయ్ వచ్చేస్తున్నాడు..!


ఆసియా కప్–2025కు ముందు టీమిండియాకు శుభవార్త అందింది. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఖండాంతర? టోర్నీకి సిద్ధమయ్యాడు. సైకె కొద్ది రోజుల కిందట మ్యూనిచ్‌లో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. సర్జరీ విజయవంతం కావడంతో అతను ఎన్‌సీఏలో రిపోర్ట్ చేశాడు. ఆసియా కప్ సమయానికి పూర్తి ఫిట్‌నెస్ సాధించేందుకు ఎన్‌సీఏలో తగు చర్యలు చేపట్టాడు. ఎన్‌సీఏలో రిపోర్ట్ చేయడం వల్ల సైకెను దులీప్ ట్రోఫీ కోసం పరిగణలోకి తీసుకోలేదు. వెస్ట్ జోన్ సెలెక్టర్లు సైకె అందుబాటులో లేకపోవడంతో శార్దూల్ ఠాకూర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ జట్టులో ముంబై స్టార్లు, టీమిండియా ప్లేయర్లు యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, షమ్స్ ములానీ, తనుశ్ కోటియన్, తుషార్ దేశ్‌పాండే ఉన్నారు. కాగా, ఆసియా కప్ పూర్తి షెడ్యూల్ ఇటీవలే విడుదలైంది. ఈ టోర్నీని సెప్టెంబర్ 9–28 మధ్య తేదీల్లో యూఏఈ వేదికగా నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో సూర్యకుమార్ యాదవ్ భారత జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాల్సి ఉంది.




సైకె ఈ ఏడాది ఐపీఎల్‌లో చివరిసారి బ్యాట్ పట్టాడు. ఆతర్వాత అతను శస్త్ర చికిత్స నిమిత్తం మ్యూనిచ్‌కు వెళ్లాడు. మరో టీమిండియా బ్యాటర్ కూడా ఇటీవలే ఎన్‌సీఏని సందర్శించాడు.

## ట్రంప్ సుంకంతో ఈ రెండు పరిశ్రమలపై ప్రభావం..


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకం విధించారు. ఇది భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో పాటు బికనేరి భుజియా, రస్గుల్లా(స్వీట్)కు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. కాబట్టి బికనేర్ నుంచి యూఎస్‌కి పెద్ద మొత్తంలో స్వీట్లు, నామ్కీన్ ఎగుమతి చేస్తారు. కాగా.. రాజస్థాన్‌లోని బికనీర్‌లో రెండు ప్రధాన పరిశ్రమలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ఇది కార్పెట్, ఉన్ని, నమ్కీన్ తోపాటు స్వీట్స్ పరిశ్రమలతో సంబంధం ఉన్న వ్యాపారుల ఆందోళనను పెంచింది. ప్రతి ఏటా బికనీర్ నుంచి దాదాపు రూ.2500 కోట్ల విలువైన కార్పెట్‌లు ఎగుమతి అవుతాయి. అందులో 70% అమెరికాకే వెళుతుంది. ఇక్కడి కార్పెట్ పరిశ్రమ స్థానిక స్థాయిలో ఉపాధిని కల్పించడమే కాకుండా.. దేశవ్యాప్తంగా దాదాపు 25 లక్షల మంది ప్రత్యక్ష, 50 లక్షల మంది పరోక్ష కార్మికులు దీనితో సంబంధం కలిగి ఉన్నారు. సుంకం విధించిన తర్వాత, కార్పెట్ తయారీ ఖర్చు పెరుగుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడటం కష్టమవుతుంది. అందుకే పరిశ్రమలకు మద్దతు ప్యాకేజీలు ఇవ్వాలి అని రాజస్థాన్ ఉన్ని పరిశ్రమల సంఘం అధ్యక్షుడు కమల్ కల్లా అన్నారు. దీంతో పాటు బికనేరి భుజియా, రస్గుల్లా(స్వీచ్)కు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. కాబట్టి బికనేర్ నుంచి యూఎస్‌కి పెద్ద మొత్తంలో స్వీట్లు, నామ్కీన్ ఎగుమతి చేస్తారు. ఏటా దాదాపు 10 కోట్ల రూపాయల విలువైన నామ్కీన్(స్వీట్), స్వీట్లు యూఎస్‌కి ఎగుమతి చేస్తారు. కానీ సుంకం విధించడం వల్ల ఈ స్వీట్ల రంగం ప్రభావితమవుతుంది. వాణిజ్యంలో 30 నుంచి 40 శాతం తగ్గుదల ఉండే అవకాశం ఉంది. ఇది పండుగల సీజన్, పెద్ద సంఖ్యలో ఆసియన్లు అమెరికాలో నివసిస్తున్నారు. కాబట్టి ఈ స్వీట్ల పరిశ్రమ ప్రభావితం అవుతుంది. ఈ సుంకం అనంతరం వ్యాపారులు ఇప్పుడు ఇతర దేశాలలో ఎగుమతి అవకాశాలను పరిశీలించడం ప్రారంభించారు. కేంద్ర తమను కాపాడాలని కోరుతున్నారు.



# హైదరాబాద్‌లో ఆఫీస్ వసతులు రూ.1.39 లక్షల కోట్లు


న్యూఢిల్లీ: హైదరాబాద్‌లో రూ.1.39 లక్షల కోట్ల విలువైన 123 మిలియన్ చదరపు అడుగుల (ఎస్ఎఫ్‌టీ) కార్యాలయ వసతులు (ఆఫీస్ స్పేస్) ఉన్నట్టు నైట్‌ఫ్రాంక్ నివేదిక వెల్లడించింది. అంతేకాదు దేశవ్యాప్తంగా టాప్–8 నగరాల్లో జూన్ త్రైమాసికం చివరికి 993 మిలియన్ ఎస్ఎఫ్‌టీ ఆఫీస్ స్పేస్ అందుబాటులో ఉండగా, దీని విలువ 187 బిలియన్ డాలర్లు ఉన్నట్టు తెలిపింది. ఈ నగరాల్లో సెప్టెంబర్ త్రైమాసికం చివరికి కార్యాలయ వసతుల పరిమాణం బిలియన్ చదరపు అడుగులకు చేరుకుంటుందని అంచనా వేసింది. ప్రస్తుతం యూఎస్‌లో 10.2 బిలియన్ ఎస్ఎఫ్‌టీ, చైనాలో 6.26 బిలియన్ ఎస్ఎఫ్‌టీ, జపాన్‌లో 1.77 బిలియన్ ఎస్ఎఫ్‌టీ చొప్పున ఆఫీస్ స్పేస్ ఉన్నట్టు గుర్తు చేసింది. “2005లో 200 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉన్న ఆఫీస్ స్పేస్ ఏటా 8.6 శాతం చొప్పున పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాది చివరికి బిలియన్ ఎస్ఎఫ్‌టీకి చేరుకుంటుంది”అని నైట్‌ఫ్రాంక్ ఇండియా వెల్లడించింది.

నగరాల వారీగా.. – బెంగళూరులో ఆఫీస్ వసతుల పరిమాణం జూన్ చివరికి 229 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉండగా, దీని వలువ 49 మిలియన్ డాలర్లు. – ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో 44 బిలియన్ డాలర్ల విలువైన 199 మిలియన్ ఎస్ఎఫ్‌టీ కార్యాలయ వసతులు అందుబాటులో ఉన్నాయి. – ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లో మొత్తం 169 మిలియన్ ఎస్ఎఫ్‌టీ (41 బిలియన్ డాలర్లు) అందుబాటులో ఉంది. – పుణెలో 106 మిలియన్ ఎస్ఎఫ్‌టీ ఆఫీస్ స్పేస్ ఉండగా, దీని విలువ 16



బిలియన్ డాలర్లు. – 13 బిలియన్ డాలర్ల విలువైన 92 మిలియన్ ఎస్ఎఫ్‌టీ ఆఫీసు వసతులకు చెన్నై నగరం వేదికగా ఉంది. – అహ్మదాబాద్‌లో 41 మిలియన్ ఎస్ఎఫ్‌టీ (4 బిలియన్ డాలర్లు), కోల్‌కతాలో 34 మిలియన్ ఎస్ఎఫ్‌టీ (4 బిలియన్ డాలర్లు) మేర కార్యాలయ వసతులు ఉన్నట్టు ఈ నివేదిక వెల్లడించింది. – టాప్–8 నగరాల్లోని మొత్తం ఆఫీస్ స్పేస్‌లో గ్రేడ్–ఏ వసతులు 53 శాతంగా ఉంటే, గ్రేడ్%–%బీ వాటా 43 శాతంగా, గ్రేడ్–సీ 4 శాతం చొప్పున ఉన్నాయి. “గత 35 ఏళ్లలో భారత్‌లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఎంతో మార్పును చూసింది. ముఖ్యంగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జీసీసీలు) ఆఫీస్ స్పేస్ డిమాండ్‌కు ప్రధాన చోదకంగా నిలుస్తున్నాయి. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆఫీస్ మార్కెట్‌గా భారత్ అవతరించింది. ఇప్పటికే 0.99 మిలియన్ ఎస్ఎఫ్‌టీ ఆఫీస్ స్పేస్ అందుబాటులో ఉండగా, బిలియన్ ఎస్ఎఫ్‌టీ మార్క్‌ను త్వరలో చేరుకోనుంది”అని నైట్‌ఫ్రాంక్ ఇండియా రీసెర్చ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గులామ్ జియా తెలిపారు.


# జీసీసీల్లో కొలువుల సందడి



న్యూఢిల్లీ: దేశీయంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఈ ఆర్థిక సంవత్సరంలో పెద్ద ఎత్తున నియామకాలు చేపట్టనున్నాయి. భారతీయ పరిశ్రమల సమాఖ్య సీఐఐ, జేఎల్ఎల్ ఇండియాతో కలిసి ట్యాగ్డ్ రూపొందించిన నివేదికలో ఈ విషయం వెల్లడైంది. దీని ప్రకారం 48 శాతం జీసీసీల్లో హైరింగ్‌ను పెంచుకోవడంపై సానుకూల సెంటిమెంటు నెలకొంది. 19 శాతం సంస్థలు 2024 ఆర్థిక సంవత్సరం స్థాయిలోనే నియామకాలను కొనసాగించే యోచనలో ఉన్నాయి. ఇటు ఖర్చులు, అటు సమర్థత మధ్య సమతౌల్యాన్ని పాటించేలా 1%–%5 ఏళ్ల అనుభవం గల వారిని రిక్రూట్ చేసుకోవడంపై జీసీసీలు ప్రధానంగా దృష్టి పెడుతున్నాయి. కెరియర్‌లో పెద్దగా పురోగతి లేకుండా 18%–%24 నెలల పాటు ఒకే హోదాలో ఉండిపోవడానికి జెనరేషన్ జెడ్ ప్రొఫెషనల్స్ ఇష్టపడకపోతుండటంతో, ఉద్యోగంలో కొనసాగే సగటు వ్యవధి గణనీయంగా తగ్గిపోతున్నట్లు నివేదిక పేర్కొంది. వివిధ రంగాలవ్యాప్తంగా 100కు పైగా జీసీసీలపై అధ్యయనం ఆధారంగా ఈ రిపోర్ట్ రూపొందింది. పధాన హబ్‌లుగా ఉంటున్న నగరాల నుంచే ఎక్కువగా రిక్రూట్ చేసుకోవాలని 60 శాతం జీసీసీలు భావిస్తున్నాయి. 29 శాతం సంస్థలు మాత్రం ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి నగరాల మేళవింపుతో నియామకాలు చేపట్టే యోచనలో ఉన్నాయి. ఇక 13 శాతం జీసీసీలు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచి రిక్రూట్ చేసుకోనున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా జీసీసీల్లో నియామకాల ప్రక్రియలో గణనీయంగా మార్పులు వస్తున్నట్లు నివేదిక తెలిపింది. 48 శాతం జీసీసీలు ఏఐ ఆధారిత హైరింగ్ టూల్స్‌ను ఉపయోగించే యోచనలో ఉండగా, ఇప్పటికే 24 శాతం సంస్థలు వివిధ స్థాయుల్లో వాటిని ఉపయోగిస్తున్నట్లు పేర్కొంది.

## మళ్లీ పైపైకి బంగారం ధరలు

బంగారం ప్రియులకు మళ్లీ ధరలు షాకిస్తున్నాయి. గత వారం తగ్గుముఖం పట్టినట్టే పట్టి వీకెండ్‌లో మాత్రం ఝలక్ ఇచ్చింది. ఒక్కసారిగా అమాంతంగా పెరిగింది. సోమవారం కూడా మరోసారి స్వల్పంగా పెరిగింది. తులం బంగారం ధర రూ. 50 పెరిగింది. సిల్వర్ ధర మాత్రం ఉపశమనం కలిగించింది. ప్రస్తుతం సిల్వర్ ధర యథాస్థితిలోనే ఉంది. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర 50 రూపాయలు పెరిగి.. రూ.1,01,400 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 50 రూపాయిలు పెరిగి.. తులం బంగారం ధర రూ. 92,950 దగ్గర ట్రేడ్ అవుతోంది. మరోవైపు 18 క్యారట్ల గ్రాము బంగారం ధర 40 రూపాయిలు పెరిగి 10 గ్రాముల ధర రూ.76,050 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇది ఇలా ఉండగా.. వెండి ధరలు ఉపశమనం కలిగిస్తోంది.. కేజీ వెండి రూ.1,13,000 దగ్గర ట్రేడ్ అవుతుంది. ప్రాంతాల వారీగా నిత్యం బంగారం, వెండి ధరల్లో మార్పులు ఉంటాయి. చెన్నైలో మాత్రం కేజీ సిల్వర్ ధర రూ.1,23,00 ఉండగా.. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో మాత్రం రూ.1,13,000 ఉంది.



# సినిమా..

## సమంత వేలికి కనిపించిన స్పెషల్ రింగ్..



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రస్తుతం సినిమాల్లో బిజీగా లేకపోయినా, ఆమె గురించి నిత్యం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత తరచూ తన లైఫ్‌కు సంబంధించిన అప్డేట్లు పంచుకుంటూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటుంది. అయితే ఆమె దర్శకుడు రాజ్ నిడమోరు తో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు కొన్నాళ్లుగా నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇద్దరూ ఇటీవల అమెరికా వెకేషన్‌కు కలిసి వెళ్లినట్టు వార్తలు వచ్చాయి. అలాగే ఇటీవల ఒకే కారులో వీరిద్దరూ కనిపించడంతో ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందనే ప్రచారం ఊపందుకుంది.

అయితే తాజాగా సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ ఫొటో ఈ వార్తలకు మరింత ఆజ్యం పోసింది. ఆ ఫొటోలో ఆమె ఒంటరిగా ఓ కేఫేలో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించింది. కానీ ఆ ఫొటోలో అసలు హైలైట్ ఆమె చేతి వేలిపై ఉన్న ఓ ప్రత్యేకమైన రింగ్. ఈ రింగ్ ఓవల్ షేప్‌లో ఉండగా, ఆ రింగ్‌పైన స్టోన్ చుట్టూ డైమండ్లు అలంకరించి ఉన్నాయి. డిజైన్ చక్కగా ఉండడంతో పాటు లైటింగ్‌లో మెరుస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గతంలో ఎప్పుడు కూడా ఆమె చేతికి ఇలాంటి ప్రత్యేకమైన రింగ్ కనిపించలేదు. ఇది చూస్తే చాలామందికి ఒక డౌట్ వస్తుంది. ఈ రింగ్ రాజ్ నిడమోరు ఇచ్చిందా?

అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇది ఎంగేజ్‌మెంట్ రింగ్ అని కూడా కొందరు కామెంట్ చేస్తున్నారు. రాజ్–డీకే డైరెక్ట్ చేసిన ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2, సిటాడెల్: హనీ బన్నీ వంటి వెబ్‌సిరీస్‌లలో సమంత ప్రధాన పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అప్పుడు నుంచే రాజ్‌తో ఆమె స్నేహం మొదలై, ఆ సంబంధం నెమ్మదిగా ప్రేమగా మారిందన్న వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల సమంత నిర్మించిన శుభం సినిమాకు రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేయడం కూడా ఈ సంబంధాన్ని బలపరచినట్టు అంటున్నారు.అయితే ఇప్పటివ రకు ఈ రూమర్లపై న సమంత గానీ, రాజ్ గానీ స్పందించింది లేదు. కాని రోజుకొక కొత్త పుకారు మాత్రం నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది.

## నాని 'ది ప్యారడైజ్' గ్యాంగ్‌స్టర్ లుక్ వైరల్..



దసరా విజయంతో నేషనల్ లెవెల్‌కి ఎదిగిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు మరోసారి డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో జట్టుకట్టాడు. ఈ కాంబినేషన్‌లో రూపొందుతున్న కొత్త యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను నాని కెరీర్‌లోనే అతిపెద్ద బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. 1980%–%90 సమయంలో హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా, ఈ ప్రాజెక్ట్‌ను 2026 మార్చి 26న గ్లోబల్‌గా విడుదల చేయనున్నారు.

ఇటీవల లీక్ అయిన నాని లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో నాని మాస్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తున్న ఈ లుక్‌కి అభిమానులు ఫిదా అయ్యారు. "ఇది నాని కెరీర్‌లో బెస్ట్ లుక్" అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. గతంలో 'దసరా'లో వచ్చిన రఫ్ అండ్ టఫ్ లుక్‌ను మించి ఉండేలా ఈ గెటప్ ఉండడం సినిమాపై అంచనాలను పెంచేస్తోంది.

నాని ఈ సినిమాకోసం ఫిజికల్‌గా చాలా మారిపోయారు. లీన్‌గా, మసిల్డ్ బాడీతో అద్భుతంగా ట్రాన్స్‌ఫామ్ అయిన నాని, ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్‌తో స్క్రీన్‌ను షేక్ చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్.సినిమాకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మోహన్ బాబు, కయాదు లోహార్, రాఘవ జూయల్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించను న్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన 'రా స్టేట్‌మెంట్' వీడియోకు విశేష స్పందన వచ్చింది. ప్యారడైజ్‌కి సంబంధించిన ప్రతి అప్డేట్‌కు ప్రేక్షకులు ఉత్సాహంగా స్పందిస్తున్నారు. ఈ క్రేజ్ చూస్తుంటే, 'ది ప్యారడైజ్' 2026లోనే కాదు, నాని కెరీర్‌లో కూడా ఓ మైలురాయిగా నిలవనుందని నిశ్చయంగా చెప్పవచ్చు. మూవీ కోసం ఫ్యాన్స్ అయితే ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## వీరమల్లు గాయాలని ఓజీ తుడిచేస్తుందా..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలో బిజీగా ఉండడంతో ఆయన సినిమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదు. బ్రో చిత్రం తర్వాత మళ్లీ హరిహర వీరమల్లు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చిత్రానికి భారీ ఎత్తున ప్రమోషన్స్ చేపట్టారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఈ సినిమా కోసం పలు ఇంటర్వ్యూలు ఇచ్చాడు. ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లో సందడి చేశాడు. అయిన మూవీ రిలీజ్ అయ్యాక చిత్రం నిరాశ కలిగించింది. వీఎఫ్ఎక్స్ లో చేసిన మార్పులు కూడా సినిమాను నిలబెట్టలేకపోయాయి. ఫ్లాప్ టాక్ నుంచి బయటపడటానికి పవన్ కెరీర్‌లో మరో రీఎంట్రీలా ఓజీ కనిపిస్తోంది. ఓజీ – పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ మూవీ ఎట్టకేలకు రంగంలోకి దిగుతోంది. మొదటి నుంచీ భారీ అంచనాల మధ్య దూసుకెళ్తున్న ఈ చిత్రం ప్రమోషన్స్ ఆగస్ట్ 2 నుండి మొదలు కానున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కంపోజ్ చేసిన తొలి సింగిల్ అదే టైటిల్ సాంగ్ కావడం విశేషం. ఈ పాటకు ప్రత్యేకమైన హైపే ఉంది. 'ఖుషి'లోని "ఏ మేరా జహా" పాటలా ఇందులో ఇంగ్లిష్ లిరిక్స్ కూడా మిక్స్ చేసినట్టు సమాచారం. గతంలో 'తమ్ముడు'లో రమణ గోగుల కంపోజ్ చేసిన "లుక్ అట్ మై ఫేస్ ఇన్ ద మిర్రర్" తరహాలో ఓ మోడర్న్ వైబ్ అందించనున్నారని తాజా లీక్స్ చెబుతున్నాయి. సంగీతం, లిరిక్స్ నెక్ట్స్ స్టేజ్‌లో ఉంటాయని టాక్. ఇక హరిహర వీరమల్లు వల్ల నిరాశ చెందిన పవన్ ఫ్యాన్స్ ఓజీపై మరింత ఆశలు పెట్టుకున్నారు. ఊహించిన ఫలితం హరిహర వీరమల్లుతో రాలేదన్న భాద వారిలో ఉంది. అయితే సెప్టెంబర్ 25న ఓజీ సినిమా థియేటర్లలోకి రావడం ఖాయమని డివివి ఎంటర్టైన్‌మెంట్స్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఏ పరిస్థితిలోనూ వెనక్కు తగ్గమన్న సంకేతాలు కూడా ఇస్తుంది. ఈ సినిమా ఫ్యాన్స్ జోష్‌ని తప్పక పెంచుతుందని అంటున్నారు . ఇప్పటికే చాలా ఏరియాల్లో ఓజీ డిస్ట్రిబ్యూషన్ హక్కుల కోసం టాప్ బయ్యర్లు పోటీ పడుతుండగా, ఇంకా కొన్ని ప్రాంతాల్లో దానయ్య నిర్ణయం తీసుకోలేదట. సాంగ్ రిలీజ్ తర్వాత మార్కెట్ ట్రెండ్ బట్టి నిర్ణయం తీసుకోవాలన్నది ఆయన స్ట్రాటజీ. రిలీజ్ కి ఇంకా 54 రోజులు మాత్రమే ఉండటంతో డివివి టీమ్ ప్రమోషన్లతో సోషల్ మీడియాను ఊపేస్తూ, హైప్ పెంచే పనిలో బిజీగా మారనుంది.

## ఏది ఏమైన నేను అతన్నే పెళ్లి చేసుకుంటా..



20 ఏళ్లుగా దక్షిణాది సినీ పరిశ్రమలో తనదైన స్థానాన్ని సంపాదించుకున్న అగ్రహీరోయిన్ అనుష్క శెట్టి ఇప్పటికీ టాప్ లీగ్‌లో కొనసాగుతోంది. అనుష్క తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన చాలా మంది హీరోయిన్‌లు ఇప్పటికే పెళ్లి చేసుకుని కుటుంబ జీవితంలోకి అడుగుపెట్టినప్పటికీ, స్వీటి మాత్రం తనకు నచ్చిన దారిలో సాగుతూ కెరీర్‌ను కొనసాగిస్తోంది. 2005లో నాగార్జున హీరోగా నటించిన 'సూపర్' సినిమా ద్వారా వెండితెరపై అరంగేట్రం చేసిన అనుష్క, తన అందంతో, అభినయంతో తక్కువ సమయంలోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. క్లాస్, మాస్ తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది. స్టార్ హీరోలందరితో కలిసి హిట్టైన సినిమాలు చేసింది. 'బాహుబలి' అనంతరం ఆమెకు పాన్–ఇండియా క్రేజ్ వచ్చింది. అదే సమయంలో సహనటుడు ప్రభాస్‌తో అనుష్క డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు మొదలయ్యాయి. వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ విషయాలను అనుష్క, ప్రభాస్ ఇద్దరూ ఖండించారు. ఆ తరువాత ఓ ప్రముఖ వ్యాపారవేత్తతో కూడా అనుష్క పెళ్లి వార్తలు చక్కర్లు కొట్టాయి. అవి కూడా చివరికి వదంతులేనని తేలిపోయాయి. తాజా ఇంటర్వ్యూలో పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది అనుష్క. ఈ అమ్మడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ  బాహుబలి విడుదలైన తర్వాత నాపై పెళ్లి ఒత్తిడి ఎక్కువైంది. కుటుంబ సభ్యులే కాదు, మీడియా నుంచి కూడా ఇదే ప్రశ్న వస్తోంది. నాకు పెళ్లిపై పూర్తి నమ్మకం ఉంది. సరైన వ్యక్తి, సరైన సమయం వచ్చినప్పుడు తప్పకుండా పెళ్లి చేసుకుంటా. ప్రేమ లేకుండా పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదు. నేను ప్రేమించే వ్యక్తినే వివాహం చేసుకుంటాను. నా తల్లిదండ్రులు ఈ విషయంలో నాకు మద్దతుగా ఉన్నారు అని చెప్పింది. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తిని మాత్రం పెళ్లి చేసుకోను అని అనుష్క తేల్చి చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆమె భవిష్యత్తు జీవిత భాగస్వామి ఇండస్ట్రీ వ్యక్తి కాదనే క్లారిటీ వచ్చింది. కాగా, రవి తేజ, నాగార్జున, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్ సినిమాలు చేసిన అనుష్క, ఇటీవల సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. ఈ విరామం ఆమె వ్యక్తిగత జీవితంపై ఊహాగానాలకు దారితీసింది. ప్రస్తుతం ఆమె నటించిన 'ఘాటి' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రంపై మంచి అంచనాలున్నాయి. విడుదల తేదీపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

## జాతీయ అవార్డ్ గ్రహీతలకి శుభాకాంక్షలు తెలియజేసిన చిరు..



తెలుగు సినిమాలు సత్తా చాటాయి. తాజాగా 71వ జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను–మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwambhara.daily@gmail.com